క్లుప్తంగా

రెండు రోజుల్లో పరిష్కరిస్తాం



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏఈ శివ, కార్యదర్శి రాజు

సాక్షి ఎఫెక్ట్..

దౌల్తాబాద్: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో తాగు నీటి ఎద్దడిపై గురువారం సాక్షిలో 'గొంతెండుతోంది' అనే కథనం వెలువరించింది. దీనికి స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివ, పంచాయతీ కార్యదర్శి రాజు గ్రామానికి వెళ్లి సమస్య తెలుసుకున్నారు. మిషన్‌భగీరథ నీరు సక్రమంగా రావడంలేదని గ్రామస్తులు చెప్పడంతో రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం మరమ్మతుకు గురైన సింగిల్‌ఫేజ్ మోటారును సాయంత్రం వరకు మరమ్మతు చేయించాలని పంచాయతీ కార్యదర్శి రాజును ఏఈ ఆదేశించారు. వాటర్ ట్యాంకు నిండకపోవడంతోనే మిషన్‌భగీరథ నీరు సక్రమంగా రావడంలేదని త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు.

పొంగులేటికి నేతల స్వాగతం



మంత్రి పొంగులేటికి స్వాగతం పలుకుతున్న స్థానిక నేతలు

బొంరాస్‌పేట: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తొలిసారి మండలం నుంచి వెళ్తుండగా గురువారం తుంకిమెట్ల వద్ద కాంగ్రెస్ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వెంబడి కాంగ్రెస్ కొడంగల్ నియోజవర్గ ఇంచార్జి ఎనుముల తిరుపతిరెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఉన్నారు. స్వాగతం పలికిన వారిలో పార్టీ నేతలు నర్సింలుగౌడ్, జయకృష్ణ, మల్లేశం, మాజీ సర్పంచ్ మేగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



తొర్మామిడిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములు

బంట్వారం: మండల పరిధిలోని తొర్మామిడిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రాములు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. కూలీ డబ్బుల చెల్లింపులు తదితర అంశాలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు కలిగిన కూలీలందరూ వంద రోజుల పనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఎండల తీవ్రతతో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచి నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కూలీలకు ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఏసు రత్నంకు సూచించారు.

దుద్యాల్ వ్యవసాయ అధికారిగా నాగరాజు



దుద్యాల్: మండల నూతన వ్యవసాయ అధికారిగా సదుల నాగరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. పంటల దిగుబడులు పెంచేందుకు అన్ని రకాల సలహాలు, సూచనలు అందిస్తానన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

కొత్తూరు: మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవతి ప్రారంభించారు. ఐదేళ్లు నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. వైద్యులు, అధికారులు పోషకాహారంపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎదిగే వయసులో పోషకాహారం లోపిస్తే వచ్చే అనార్థాల గురించి తెలియజేశారు. వైద్యురాలు సరిత, పంచాయతీ కార్యదర్శులు రాణి, గీత, సుజాత పాల్గొన్నారు.

పిట్లం కాలనీలో తాగునీటి ఎద్దడి



తాండూరు రూరల్: మరమ్మతులకు నోచుకోని బోరు మోటారు

మరమ్మతులకు నోచుకోని బోరు మోటారు
- సరఫరా కాని మిషన్‌భగీరథ నీరు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

తాండూరు రూరల్: అసలే వేసవి కాలం. తాగునీరు సక్రమంగా సరఫరా కాక పిట్లం కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామంలోని రాంమందిర్ వెనకాల పిట్లం కాలనీ ఉంది. ఈ కాలనీలో మంగళి లక్ష్మమ్మ ఇంటి వద్ద సింగిల్ ఫేజ్ బోరు మోటారును నీటి సరఫరా కోసం అమర్చారు. ఈ మోటారు నుంచి కాలనీలోని ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. రెండు నెలల నుంచి మంగళి లక్ష్మీ ఇంటి వద్ద బోరు మోటారు మరమ్మతులకు గురైంది. ఈ బోరు మోటారును మరమ్మతులు చేయించేందుకు పంచాయతీ సిబ్బంది బయటకు తీశారు. కానీ మరమ్మతులు చేయించలేదు. దీంతో పిట్లం కాలనీ వాసుల ఇబ్బందులు తప్పడం లేదు. రోజువారి అవసరాలకు నీళ్లు లేక బిందెలతో రాంమందిర్ సమీపంలోని బోరు మోటారు వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటింటికి తాగునీరు సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో మిషన్ భగిరథ పథకం ప్రారంభించింది. తట్టేపల్లి గ్రామంలో మాత్రం మిషన్ భగిరథ పైప్‌లైన్ నుంచి తాగునీటి కోసం ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చారు. కానీ మిషన్ భగిరథ నీరు రావడం లేదని కాలనీవాసులు చెబుతున్నారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో పాటు బోరు మోటారు మరమ్మతులు నోచుకోకపోవడంతో పిట్లం కాలనీ వాసులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఇప్పటికైనా బోరు మోటారును మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోరు



పిట్లం కాలనీలో తాగునీటి ఎద్దడి నెలకొంది. మంగళి లక్ష్మీ ఇంటి వద్ద సింగిల్ ఫేజ్ బోరు మోటారు మరమ్మతులకు గురైంది. రెండు నెలలు గడిచినా మరమ్మతులు చేయించలేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో రాంమందిర్ వద్ద బోరు మోటారు నుంచి నీటిని తెచ్చుకుంటున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరుమోటారుకు మరమ్మతులు చేయించాలి.

– సునీత, పిట్లం కాలనీ, తట్టేపల్లి

వెంటనే పరిష్కరిస్తాం



తట్టెపల్లి గ్రామంలోని పిట్లం కాలనీలో తాగునీటి సమస్య ఉందని నా దృష్టికి వచ్చింది. పదే పదే బోరు మోటారు మరమ్మతులకు గురవుతుంది. మరమ్మతులు చేయాలంటే పంచాయతీలో నిధులు లేవు. అయినా బోరు మోటారుకు వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం.

– రతన్‌సింగ్, ఎంపీడీఓ, పెద్దేముల్

తాగునీటి ఎద్దడి రానీయొద్దు

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు టౌన్: వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయొద్దని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని కోకాపేట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీఓ, మిషన్ భగిరథ, పంచాయతీరాజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా నూతన బోర్లు వేయించాలన్నారు. పైప్‌లైన్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జినుగుర్తి గ్రామ సమీపంలోని శ్రీరాముల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నీటి విడుదలకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని ఇరిగేషన్ అధికారులకు ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేసిన గ్రామాల్లో లబ్ధిదారులకు మొదటి విడతగా డబ్బులు మంజూరయ్యాయన్నారు. మున్సిపల్ పరిధిలోని ఎస్‌డీఎఫ్ పనులు త్వరగా ప్రారంభించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టపంపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



తాండూరు టౌన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సులభతరంగా విద్యాబోధనే లక్ష్యం



ఘణపూర్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న బోధనోపకరణాలను పరిశీలిస్తున్న నాయకులు

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల: బోధనోపకరణాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తే విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండలం ఘణపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు పాఠాలు బోధించేటప్పుడు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హబీబ్ అహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, పీఏసీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, నాయకులు బచ్చిరెడ్డి, గోపాల్ నాయక్, జంగయ్య, శ్రీను, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తానికి మతంలేదు



రక్తదానం చేస్తున్న సామాజిక కార్యకర్త సంగమేశ్వర్

తాండూరు రూరల్: రక్తదానంతో ప్రాణాన్ని కాపాడొచ్చని పలువురు పేర్కొన్నారు. తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ సత్తార్ మియా అనారోగ్యానికి గురయ్యాడు. రక్తం తక్కువగా ఉండడంతో అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రిలోని రక్త నిధి కేంద్రాన్ని సంప్రదించారు. అక్కడ రక్తం అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు పలువురిని ఫోన్లో 'ఏ' పాజిటీవ్ రక్తం కావాలని కోరారు. స్నేహితుల నుంచి సమాచారం తెలుసుకున్న పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వడ్ల సంగమేశ్వర్ వెంటనే రక్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చాడు. గురువారం తాండూరు పట్టణంలోని జిల్లా ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేశాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేసినందుకు ఆయనను పలువురు అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

దౌల్తాబాద్: మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు గాయత్రి, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, సీఈఓ అనంతయ్య, మండల అధ్యక్షుడు వెంకట్రావు, డైరెక్టర్లు బి.నర్సిములు, ఆశప్ప, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

కనీస సమాచారం ఇవ్వరా?

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తే తమకు కనీస సమాచారం ఇవ్వరా? అని కొడంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సేవ్యానాయక్, కొటంరాములు, నర్సిములు పీఏసీఎస్ సీఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అధికారులకు అనుసంధానం చేస్తూ రైతుల సమస్యలు పరిష్కరించడానికి తమను ప్రభుత్వం డైరెక్టర్లుగా ఎంపిక చేసిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ విషయం గురించి ఉన్నతాధికారులకు తాము ఫిర్యాదు చేస్తామన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



షాద్‌నగర్: దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలోని దేవునిపల్లిలో దెబ్బతిన్న పంటలను స్థానిక నేతలతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అకాలంగా కురిసిన భారీ వర్షానికి దెబ్బతిందన్నారు. పంటలు, తోటల సాగు కోసం రైతులు, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారన్నారు. పంట చేతికి రాకపోగా అప్పులు మిగిలిపోయాయని అన్నారు. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి 32 ఎకరాలు మామిడి తోట, పసుల జంగయ్యకు చెందిన 4 ఎకరాల బొప్పాయి తోట పూర్తి దెబ్బతిన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర సర్కారు అమలుచేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, గణేష్, సుధాకర్, మహేందర్‌రెడ్డి, భాను, నరేందర్‌రెడ్డి, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొత్తూరు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గావ్‌చలో–బస్తీచలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా అందుతున్న సన్న బియ్యం పంపిణీలో కేంద్రం వాటా ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణతో పాటు పలు పథకాలకు కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇలాంటి విషయాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలే ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. నర్సింహాగౌడ్, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌చారి, హరికృష్ణ, నరేందర్‌రెడ్డి, నర్సింహ, మోహన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు



మొయినాబాద్: సురంగల్‌లో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యులు



శంకర్‌పల్లి: ఇరుకుంట తండాలో టీకాలు వేస్తున్న డాక్టర్ శ్రావణి

మొయినాబాద్: పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి అహ్మద్ అన్నారు. మున్సిపాలిటీలోని సురంగల్‌లో గురువారం గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 192 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీకాలు కార్యక్రమంలో గ్రామాల వారీగా గురువారం నుంచి మే 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ, మండల పరిధిలోని పాడిరైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ప్రసన్నకుమార్, భీంరావ్, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల పాటు..

శంకర్‌పల్లి: మండలంలో నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు శంకర్‌పల్లి పశు వైద్యాధికారి మానసరెడ్డి, మహారాజ్‌పేట్ పశు వైద్యాధికారి శ్రావణి తెలిపారు. గురువారం మండలంలోని చిన్న శంకర్‌పల్లి, ఇరుకుంట తండాలో వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించారు. పశు వైద్యాధికారులు మాట్లాడుతూ.. వచ్చే నెల 14వరకు మండలంలో ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని చెప్పారు. ఇందుకు 4 బృందాలు ఏర్పాటు చేసుకున్నట్లు స్పష్టం చేశారు.

గర్భకోశ వ్యాధులకు చెక్

షాబాద్: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని రేగడిదోస్వాడ, షాబాద్ పశువైద్యాధికారులు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ స్రవంతి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మాచన్‌పల్లి, కుమ్మరిగూడ, రేగడిదోస్వాడ గ్రామాలల్లో పశువులకు గాలి టీకాలు వేశారు. గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండాలంటే టీకాలు తప్పకుండా వేయించాలన్నారు.

రేపు భూ భారతి చట్టంపై అవగాహన

బంట్వారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై 19వ తేదీన బంట్వారం రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని రెవెన్యూ పరమైన సమస్యలు, పరిష్కారాలు తదితర అంశాలపై ఈ సదస్సులో రైతులకు వివరించనున్నట్లు ఆయన తెలిపారు. భూ భారతి చట్టంలో ఏమైనా అనుమానాలు ఉంటే రైతులు నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని రైతులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

రాజీవ్ యువవికాసం హార్డ్‌కాపీల స్వీకరణ

తాండూరు రూరల్: రాజీవ్ యువ వికాసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న హార్డ్‌కాపీల జిరాక్స్ ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీఓ విశ్వప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాండూరు మండలంలో ఇప్పటివరకు 1,224 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఇందులో ఎస్సీ–313, ఎస్టీ–66, బీసీ–750, ఓసీ(మైనార్టీ) –70, ఈబీసీ–20, ఇతరులు–15 వచ్చాయని తెలిపారు. ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పెద్దేముల్‌లో 1,722 దరఖాస్తులు..

పెద్దేముల్ మండలంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు 1,722 వచ్చినట్లు ఎంపీడీఓ రతన్‌సింగ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ఎస్సీ–489, ఎస్టీ–362, బీసీ–710, ఈబీసీ–22, ఓసీ(మైనార్టీ)–138, ఇతరులు–1 దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుల అనంతరం హార్డ్‌కాపీలతో పాటు జిరాక్స్‌లు ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో లాభాలు

డివిజన్ హార్టికల్చర్ అధికారి హిమబిందు

షాద్‌నగర్: ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలను పొందవచ్చని డివిజన్ హార్టికల్చర్ అధికారి హిమబిందు పేర్కొన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్‌లో ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండల పరిధిలో దాదాపు 252 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు అవుతుందన్నారు. దీని నిర్వాహణకు డబ్బులు నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంట సాగు చేసిన రైతులకు 90శాతం సబ్సిడీపై డ్రిప్ అందజేస్తారన్నారు. ఎరువులకు ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగేళ్లకు రూ.16800లను ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుందన్నారు. ఎకరాలకు 8 నుంచి 10 టన్నులపైనే గెలల దిగుబడి వస్తుందని, ఒక టన్ను రూ.21వేలు ఉంటుందన్నారు. ఆయిల్‌పామ్ పంటను మార్కెట్‌కు తీసుకువెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని, కంపెనీవారే పొలం దగ్గరకు వచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆయిల్ వాల్యూ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్‌రావు, ఏరియా మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మల్లారెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హిమబిందు

విద్యతోనే ఉన్నతస్థాయి

షాబాద్: ప్రభుత్వ ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకమ్మగూడ ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు గురుకుల విద్యాసంస్థలకు ఎంపిక కావడంతో సన్మాన కార్యక్రమాన్ని హెచ్‌ఎం సింహాద్రినాయుడుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ పాండు, కాంప్లెక్స్ జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ సరిత, నాయకులు నర్సింహులు, కుమార్, హరీష్, శ్రీకాంత్, రవి, మహేందర్, ఉపాధ్యాయులు హేమసుందర్ రావు, సరిత, అంగన్‌వాడీ వినోద, తదితరులున్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

సీడీపీఓ మోహరున్నీసా


పరిగి: ప్రతీ రోజు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండొచ్చని పరిగి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ మోహరున్నీసా పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిట్యాల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల్లో ఉండే పోషకవిలువలు, విటమిన్ల గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు ప్రభుత్వం ఉచితంగా పోషక ఆహారాన్ని అందజేస్తుందన్నారు. దీన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉజ్వలరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు బాలకిష్టమ్మ ప్రమీల, మాధవి తదితరులు పాల్గొన్నారు.



పరిగి: గర్భిణికి సీమంతం నిర్వహిస్తున్న మోహరున్నీసా తదితరులు

గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి

పూడూరు: గర్భిణులు, బాలింతాలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా గురువారం మండల పరిధిలోని మంచనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ మాసోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతం, ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసనం చేశారు. అనంతరం సామ్, మామ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ ఈశ్వరమ్మ, వీవోఏలు అనిత, ఉమాదేవి, లక్ష్మి, శ్రీకళ, శిరీష, లక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.



పూడూరు: మంచనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో..